




www.manavaarthamirror.com

# మన వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

సంపుటి 02 — సంచిక 104 — రంగారెడ్డి — గురువారం 10 సెప్టెంబర్ 2026 — ఎడిటర్ :శ్రీధర్‌యాదవ్ — పేజీలు :8 — వేల:4/రూ


## శ్రీలంక అధ్యక్షుడితో రాజ్‌నాథ్ భేటీ

- కొలంబోలో అనుర కుమార దిస్సానాయకేతో సమావేశం
- ద్వైపాక్షిక సంబంధాలపై చర్చ
- ప్రాంతీయ శాంతి, భద్రతకు కలిసి పనిచేయాలని నిర్ణయం



## ఆర్థిక రంగ భవిష్యత్తుకు దిశానిర్దేశం

- ముంబయిలో 7వ గ్లోబల్ ఫిన్ టెక్ ఫెస్ట్ 2026ను ప్రారంభించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ
- ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా వెల్కమ్ స్పీచ్, కీలక నేతల హాజరు
- ఏజెంటిక్ ఏఐ, టోకనైజేషన్, క్వాంటమ్ టెక్నాలజీలపై ప్రత్యేక ఫోకస్






## దళితులకు న్యాయం జరగాలి

- ఉపముఖ్యమంత్రి. భట్టి విక్రమార్క
- అసెంబ్లీలో బీఆర్ఎస్‌పై విమర్శలు
- దళితుల పట్ల అవమానకం వైఖరిని ఖండన

# ఆర్టీఐ అమలుపై జాతీయ సదస్సు ప్రారంభం



- హైదరాబాద్‌లో రెండు రోజుల జాతీయ సదస్సు
- పారదర్శక పాలనకు ఆర్టీఐ కీలకమన్న సీఎం
- దేశవ్యాప్తంగా సమాచార కమిషనర్ల హాజరు

హైదరాబాద్, సెప్టెంబర్ 9.

సమాచార హక్కు చట్టం అమలులో కార్యాచరణ ఏకరూపత, సవాళ్లు, పరిష్కారాల అంశాలపై తెలంగాణ సమాచార కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండు రోజుల జాతీయ సదస్సుకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్‌లోని అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్

## 2027లో పాదయాత్ర చేస్తా.

- వై ఎస్ జగన్.
- 2027 లో సెప్టెంబర్ లేదా అక్టోబర్‌లో పాదయాత్ర ప్రారంభిస్తానన్న వైసీపీ అధినేత
- స్థానిక సంస్థల ఎన్నికలు ఆలస్యం చేస్తున్నారని ఆరోపణ
- ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడంలో కూటమి ప్రభుత్వం విఫలం
- వైఎస్ జగన్ మోహన్ రెడ్డి





## శ్రీవారి బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు

- సాలకట్ల, నవరాత్రి బ్రహ్మోత్సవాల బుక్లెట్ ఆవిష్కరణ
- భక్తుల కోసం ఉత్సవాల పూర్తి వివరాల విడుదల
- వైభవంగా నిర్వహణకు టీటీడీ ఏర్పాట్లు

తిరుమల, సెప్టెంబర్ 9. తిరుమల శ్రీవారి సాలకట్ల, నవరాత్రి బ్రహ్మోత్సవాల నిర్వహణకు టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేపట్టింది. ఈ నేపథ్యంలో 2026 సంవత్సరానికి సంబం ధించిన బ్రహ్మోత్సవాల బుక్లెట్‌ను తిరుమల అన్నమయ్య భవనంలో జరిగిన టీటీడీ పాలకమండలి సమావేశం సందర్భంగా ఆవిష్కరించారు. బ్రహ్మోత్సవాల నిర్వహణ, వాహన సేవలు, ప్రత్యేక ఉత్స వాల వివరాలను భక్తులకు అందుబాటులో ఉంచేందుకు ఈ బుక్లెట్‌ను రూపొందించారు.టీటీడీ ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం సాలకట్ల బ్రహ్మోత్సవాలు



## ఉద్యోగాల వయోపరిమితి పెంచాలని విజ్ఞప్తి

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బల్మూర్ వెంకట్ వినతిపత్రం
- కానిస్టేబుల్, ఎస్సై అభ్యర్థులకు ఊరట కల్పించాలని డిమాండ్
- నిరుద్యోగుల సమస్యపై సానుకూల స్పందన

## దోషులపై కఠిన చర్యలు తప్పవు

- సీఎం రేవంత్ రెడ్డి
- శాసనసభ ఘటనలపై సమగ్ర విచారణకు ఆదేశం
- క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ప్రభుత్వ నిర్ణయం
- స్పీకర్‌కు ప్రభుత్వం అండగా ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి హామీ



హైదరాబాద్, సెప్టెంబర్ 9.

శాసనసభ వర్షాకాల సమావేశాల తొలి రోజు సెప్టెంబర్ 6న చోటుచేసుకున్న సంఘటనలపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి శాసనసభలో ప్రకటించారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను ఉద్దేశించి జరిగిన అనుచిత వ్యాఖ్యలు, ఇతర పరిణామాలపై సభలో సుదీర్ఘ చర్చ అనంతరం ఆయన ఈ ప్రకటన చేశారు. స్పీకర్‌ను అవమానించేలా జరిగిన ఘటనలపై యావత్ శాసనసభ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిందని ముఖ్యమంత్రి తెలిపారు. సభాపతి స్థానానికి జరిగిన అవమానం మొత్తం శాసనసభకు జరిగిన అవమానంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. ఈ విషయంలో స్పీకర్‌కు ప్రభుత్వం, శాసనసభ పూర్తి స్థాయిలో అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు.



## గవర్నర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మంత్రులు

- లోక్ భవన్‌లో గవర్నర్‌తో భేటీ
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలో సమావేశం
- పాల్గొన్న పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు

హైదరాబాద్,", సెప్టెంబర్ 9.

తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు బుధవారం హైదరాబాద్‌లోని లోక్ భవన్‌లో తెలంగాణ గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లాను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటీలో రాష్ట్ర మంత్రులు దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, సీతక్క, మహ్మద్ అజారుద్దీన్, వివేక్, లక్ష్మణ్ కుమార్, వాకిటి శ్రీహరి పాల్గొన్నారు. అలాగే ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, వేద్మ బొజ్జు పటేల్ కూడా

## కాళోజీకి సీఎం ఘన నివాళులు

- జయంతి సందర్భంగా పుష్పాంజలి ఘటింపు
- మహనీయుడి సేవలను స్మరణ



## గవర్నర్‌కు కాంగ్రెస్ ప్రభుత్వ దౌర్జన్యాలను వివరించాం.

- కేటీఆర్
- శాసనసభ తొలి రోజు జరిగిన ఘటనలపై గవర్నర్‌కు ఫిర్యాదు
- మహిళా ఎమ్మెల్యేలపై దాడుల ఆధారాలు సమర్పించామని వెల్లడి
- హైకోర్టు ఆదేశాలను ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపణ
- అవసరమైతే జాతీయ మహిళా కమిషన్‌ను ఆశ్రయిస్తామని స్పష్టం



హైదరాబాద్, సెప్టెంబర్ 9.

లోక్ భవన్‌లో రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాను కలిసి అనంతరం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ఇటీవల శాసనసభ సమావేశాల తొలి రోజు కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో పోలీసులు తమపై ప్రదర్శించిన దౌర్జన్యాలను గవర్నర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. రాహుల్ గాంధీ పార్లమెంటులో వ్యక్తం చేసిన నిరసన తరహాలోనే టీ-షర్ట్ ద్వారా నిరసన తెలపాలని భావించిన తమను శాసనసభలోకి అనుమతించకుండా రోడ్డుపైనే అడ్డుకున్నారని ఆరోపించారు.

## ఓయూ 85వ స్నాతకోత్సవంలో డా. గ్యాదరి బాలరాంకు పీహెచ్‌డీ




**సికింద్రాబాద్, సెప్టెంబర్ 9 (వార్త మిర్రర్):** ఉస్మానియా విశ్వవిద్యాలయం 85వ స్నాతకోత్సవం సందర్భంగా విద్యా, పరిశోధనా రంగాల్లో విశేష ప్రతిభ కనబరిచిన డా. గ్యాదరి బాలరాం పీహెచ్‌డీ డాక్టరేట్‌ను అందుకున్నారు. స్నాతకోత్సవ కార్యక్రమంలో గవర్నర్ చేతుల మీదుగా డాక్టరేట్ అందుకోవడం ఆయన విద్యా ప్రస్థానంలో ప్రతిష్ఠాత్మక మైలురాయిగా నిలిచింది.డా. గ్యాదరి బాలరాం ఉస్మానియా విశ్వవిద్యాలయం ఎలక్ట్రికల్ విభాగం (ఈఈఈ)లో పరిశోధన పూర్తి చేశారు. మైక్రోగ్రిడ్ పవర్ సిస్టమ్స్‌లో హైబ్రిడ్ పునరుత్పాదక ఇంధన వనరులను సమర్థవంతంగా వినియోగించడం, హార్మోనిక్స్ తగ్గింపు, సమతుల్య మార్పిడి తదితర కీలక అంశాలపై ఆయన పరిశోధన సాగింది. ఈ పరిశోధనకు శాతవాహన యూనివర్సిటీ రిజిస్ట్రార్, ప్రొఫెసర్ పి. సతీష్‌కుమార్ పర్యవేక్షకులుగా వ్యవహరించారు.డాక్టరేట్ సాధించిన డా. గ్యాదరి బాలరాంను ఉస్మానియా విశ్వవిద్యాలయం ఎలక్ట్రికల్ విభాగం హెచ్‌ఓడీ ప్రొఫెసర్ సుశీల ప్రత్యేకంగా అభినందించారు. ప్రొఫెసర్లు బి. మంగు, మల్లేశం, ఈ. విద్యాసాగర్, యేసురత్నం, డా. రమణ, డా. శిరీష తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహిస్తూ విద్యా, పరిశోధనా రంగాల్లో మరింత సేవలందించాలని ఆకాంక్షించారు.

## రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్‌కు జన్మదిన శుభాకాంక్షలు...



**సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 9..**రాజ్యసభ సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు అనిల్ కుమార్ యాదవ్ జన్మదిన వేడుకలు హైదరాబాద్‌లోని ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ సభ్యుడు మోతె శోభన్ రెడ్డి పాల్గొని అనిల్ కుమార్ యాదవ్‌కు పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ మోతె శోభన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం శ్రీ అనిల్ కుమార్ యాదవ్ మరింత సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు. ప్రజల ఆశయాలు, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లడంలో యువ నాయకత్వం కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందన్నారు.అనిల్ కుమార్ యాదవ్‌కు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని, ప్రజా జీవితంలో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి ప్రజలకు సేవలందించాలని మోతె శోభన్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ జన్మదిన వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొని అనిల్ కుమార్ యాదవ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## మాదాపూర్ పోలీస్ స్టేషన్‌లో గణేష్ ఉత్సవ కమిటీలతో ముందస్తు సమావేశం....



**మాదాపూర్ వార్త మిర్రర్ :** వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకునేందుకు మాదాపూర్ పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా బుధవారం మాదాపూర్ పోలీస్ స్టేషన్ లో గణేష్ ఉత్సవ కమిటీ ఆర్గనైజర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.రాబోయే వినాయక చవితి ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా వేడుకలు జరుపుకోవాలని పోలీసులు కమిటీ నిర్వాహకులకు సూచించారు.ఈ సమావేశంలో మాదాపూర్ డివిజన్ ఏసీపీ సీ. ఎచ్. శ్రీధర్ , మాదాపూర్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ కే.వి. సుబ్బారావు తో పాటు డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ పి. రమేష్, ఎస్.ఐ..లు నరేష్ కుమార్, సురేష్ కుమార్, సంతోష్ కుమార్, రాఘవేంద్ర గౌడ్ మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.ఉత్సవాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మండపాలకు అనుమతులు, విద్యుత్ భద్రత, డీజే సౌండ్ నిబంధనలు, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ తదితర అంశాలపై కమిటీ సభ్యులకు పోలీసులు దిశానిర్దేశం చేశారు. పోలీస్ శాఖకు పూర్తిగా సహకరిస్తామని ఉత్సవ కమిటీ నిర్వాహకులు తెలిపారు.

# ఉచిత వైద్య శిబిరాల నిర్వహణకు రెండు సంస్థల ఒప్పందం



**సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 9:**సమాజంలోని పేదలు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు ఉచిత వైద్య సేవలు అందించేందుకు సహితి ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ, వెస్ట్రన్ ఆసుపత్రి మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందంలో భాగంగా నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలను విస్తృతంగా నిర్వహించాలని ఇరు సంస్థలు నిర్ణయించాయి.శిబిరాల్లో ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు నిర్వహించడంతో పాటు వైద్యుల సలహాలు, ఆరోగ్యంపై అవగాహన, అవసరమైన వారికి తదుపరి వైద్య చికిత్సకు మార్గదర్శకత్వం అందించనున్నారు. ముఖ్యంగా క్యాన్సర్, రక్తపోటు, మధుమే హం, మహిళలు, చిన్నారుల ఆరోగ్యంతో పాటు జీవనశైలి కారణంగా వచ్చే వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించనున్నారు.ఈ సందర్భంగా సహితి ఫౌండేషన్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి రాముల కొమురయ్య మాట్లాడుతూ.. ఆరోగ్య సేవలు ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో వెస్ట్రన్ ఆసుపత్రితో కలిసి ఉచిత వైద్య శిబిరాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని తెలిపారు. అవసరమైన వర్గాలకు వైద్య సహాయం అందించడం తమ సంస్థ ప్రధాన సామాజిక బాధ్యతల్లో ఒకటని పేర్కొన్నారు.వెస్ట్రన్ ఆసుపత్రి ప్రతినిధులు మాట్లాడుతూ.. ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంచడంతో పాటు అవసరమైన వారికి నాణ్యమైన వైద్య సలహాలు అందించేందుకు సహితి ఫౌండేషన్‌తో కలిసి పనిచేయడం సంతోషంగా ఉందన్నారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే లక్ష్యంగా కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు.కార్యక్రమంలో సహితి ఫౌండేషన్ కార్యనిర్వాహక సభ్యుడు కొండి రాధాకిషన్, ప్రచార సమన్వయకర్త పిలియన్ ప్రకాష్, సంచాలకుడు కల్లం నవీన్ రెడ్డి, వెస్ట్రన్ ఆసుపత్రి వైద్య నిర్వాహకులు డాక్టర్ సయ్యద్ షా అలీ హుస్సేన్, సమన్వయకర్త స్నేహిత్, డాక్టర్ సయ్యద్ అజ్జుల్లా హుస్సేన్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎమ్మెల్యే వీర్నపెల్లి శంకరయ్య పై చర్యలు తీసుకోవాలి

### -రాయికల్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసిన బి.ఆర్.యస్ శ్రేణులు



**వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 9** బిఆర్ఎస్ పార్టీ గౌరవ అధ్యక్షులు ఉద్యమ నేత తెలంగాణ సాధకుడు తొలి ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) పై అనుచితమైన నేరపూరిత వ్యాఖ్యలు చేసిన షాద్ నగర్ శాసనసభ్యులు కె. శంకరయ్య పై భారత శిక్షస్మృతి నిబంధన మేరకు చర్యలు తీసుకోవాలని కోరుతూ రాయికల్ మండల, పట్టణ బి.ఆర్.యస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక రాయికల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ బి. ఆర్.యస్ పార్టీ అధ్యక్షులు బర్కం మల్లేష్, ఎలగేటి అనిల్, మండల, పట్టణ కో.అర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డికౌన్సిలర్ భూక్య రాకేష్ నాయక్, సర్పంచ్ లు స్వామిరెడ్డి, గుమ్మడి సంతోష్, ఉప సర్పంచ్ ఇద్దం సుధీర్ రెడ్డి, నాయకులు గోపి రాజారెడ్డి, కొయ్యాడి మహిపాల్ రెడ్డి, కన్నక మహేందర్, సోహైల్, రమపతిరావు, జకిలేటి హరీష్ రావు, చింత పెల్లి గంగారెడ్డి, ఆదిరెడ్డి, ఎద్దండి దివాకర్ రెడ్డి, ఎనుగంటి రవి, కడతల లక్ష్మీనారాయణ, నందు నాయక్, చిలుముల గంగాధర్, వాసాల రాంప్రసాద్, ఎనుగంటి రాములు, అలుపట్ల లక్ష్మణ్, రాజేంధర్ రెడ్డి , వంశీ, రాజశేఖర్ రావు, తిరుపతిరెడ్డి, బూస గంగమల్లయ్య, సత్యం గౌడ్, అంజిరెడ్డి , సత్యనారాయణ, శ్రీను నాయక్, భూక్య లక్ష్మీ, సందెల విక్రమ్, మహేష్, వినోద్, బానావత్ వెంకటేష్, తేజ, నవీన్, రాజు, ప్రణయ్ మరియు బి.ఆర్.యస్ శ్రేణులు పాల్గొన్నారు.

# చంద్రబాబు అక్రమ అరెస్టుకు మూడేళ్లు...వల్లరపు శ్రీనివాస్




**సికింద్రాబాద్, సెప్టెంబర్ 9 (వార్త మిర్రర్):** టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు మూడేళ్లు పూర్తయ్యాయని టీడీపీ సికింద్రాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి వల్లారపు శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. రాజకీయ కక్ష సాధింపుల్లో భాగంగా దేశం గర్వించే రాజనీతిజ్ఞుడిని అరెస్టు చేశారని ఆరోపించారు. చంద్రబాబు అరెస్టు దేశవ్యాప్తంగా ప్రజల్లో ఆవేదనకు కారణమైందని, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కుల, మత, ప్రాంత, వర్గ భేదాలకు అతీతంగా తెలుగు ప్రజలంతా గళమెత్తేలా చేసిందని శ్రీనివాస్ పేర్కొన్నారు. రాజకీయ ప్రయోజనాలను సైతం పక్కనపెట్టి ప్రజాస్వామ్యం కోసం పోరాడే చంద్రబాబును అప్రజాస్వామికంగా అరెస్టు చేసి అప్పటి వైసీపీ ప్రభుత్వం తీవ్ర విమర్శలు ఎదుర్కొందన్నారు.2023 సెప్టెంబర్ 9న నాటి వైసీపీ ప్రభుత్వం చంద్రబాబును అరెస్టు చేసి 53 రోజులపాటు జైలులో ఉంచిందని తెలిపారు. నంద్యాలలోని ఓ ఫంక్షన్ హాల్ వద్ద బస్సులో ఉన్న చంద్రబాబును అరెస్టు చేసేందుకు సెప్టెంబర్ 8 అర్ధరాత్రి నుంచి పోలీసులు వ్యవహరించిన తీరు ప్రజలకు ఇప్పటికీ గుర్తుందని అన్నారు. మాజీ ముఖ్యమంత్రిని ఆయన విశ్రాంతి తీసుకుంటున్న బస్సు వద్ద అరెస్టు చేసిన ఘటనను ప్రజలు మరిచిపోలేరన్నారు.అరెస్టు అనంతరం కోర్టుకు తీసుకెళ్తున్న సమయంలో 45 ఏళ్ల రాజకీయ ప్రస్థానం, ప్రజాసేవను గుర్తు చేసుకుంటూ చంద్రబాబు కూర్చున్న దృశ్యం ప్రతి ఒక్కరినీ కలచివేసిందని శ్రీనివాస్ అన్నారు. చంద్రబాబు అరెస్టు వైసీపీ ప్రభుత్వ పతనానికి నాంది పలికిన ఘటనగా ఆయన అభివర్ణించారు.

# అర్ధరాత్రి చొరబడి.. చైన్ చోరీ

### -ముగ్గురు నిందితుల అరెస్టు..

### 1.5 తులాల బంగారం, బైక్ స్వాధీనం



**వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 9**
వృద్ధురాలి ఇంట్లో అర్ధరాత్రి చొరబడి మెడలోని బంగారు గొలుసును అపహరించిన ఘటనలో ముగ్గురు యువకులను రాయికల్ పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి 1.5 తులాల బంగారు గొలుసు, ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నట్లు జగిత్యాల డీఎస్పీ కె. పురుషోత్తం రెడ్డి తెలిపారు.
రాయికల్ పట్టణంలోని ఇటిక్యాల ఎక్స్ రోడ్డులో నివసిస్తున్న కల్లెడ నర్సు (71) ఈ నెల 4వ తేదీ రాత్రి ఇంట్లో నిద్రిస్తుండగా, అర్ధరాత్రి సమయంలో ముగ్గురు వ్యక్తులు ఇంటి తలుపును నెట్టి లోపలికి ప్రవేశించారు. ఆమె మెడలో ఉన్న ఒకటిన్నర తులాల బంగారు గొలుసును అపహరించి పరారయ్యారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు రాయికల్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా మంగళవారం కుమ్మరిపల్లి బస్టాండ్ వద్ద ద్విచక్ర వాహనంపై రాయికల్ వైపు వస్తున్న పల్లికొండ నరేష్ (25), తోపారపు నవనీత్ (19), కల్లెడ మనోజ్ (19)లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నేరానికి పాల్పడినట్లు అంగీకరించడంతో అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. కేసును ఛేదించడంలో కృషి చేసిన రూరల్ సీఐ సుధాకర్, ఎస్ఐ సుదీర్‌రావు, పోలీసు సిబ్బంది, సర్కిల్ క్రైమ్ పార్టీ సభ్యులు శ్రీనివాస్, విజయ్, తిరుమల్‌లను డీఎస్పీ అభినందించి బహుమతులు అందజేశారు. ఇళ్లలోని విలువైన వస్తువులను భద్రంగా ఉంచుకోవాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని పోలీసులు సూచించారు.

## పొలాస పరిశోధన స్థానంలో ఘనంగా తెలుగు బాషా దినోత్సవం




**వార్త మిర్రర్ జగిత్యాల ప్రతినిధి సెప్టెంబర్ 9**బుధవారం రోజున శ్రీ కాళోజి నారాయణ రావు జయంతిని తెలుగు బాషా దినోత్సవంగా జగిత్యాల రూరల్ మండలం లోని పొలాస పరిశోధన స్థానంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డా. రాజేష్ కార్యక్రమం యొక్క ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో బోధన, బోధనేతర సిబ్బంది, పాలిటెక్నిక్ విద్యార్థులు పాల్గొన్నారు.

# బీసీల రాజ్యాధికారమే లక్ష్యం

# మల్లన్న పాదయాత్రకు సిద్ధం

- అగ్రవర్ణాల మోసానికి చరమగీతం బీసీల రాజ్యాధికారం కోసం మల్లన్న పాదయాత్ర
- బీసీలు ఏకమవ్వాలి బహుజన రాజ్యం సాధించాలి మల్లన్న పాదయాత్రకు పిలుపు
- బహుజన రాజ్యాధికారమే ధ్యేయం
- సెప్టెంబర్ 17 నుంచి మల్లన్న పోరుబాట
- అగ్రవర్ణ పార్టీలు బీసీలను మోసం చేశాయి :
- టీఆర్పీ జిల్లా అధ్యక్షుడు సాయిని పాపన్న



**వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 9**
బీసీలకు రాజకీయంగా రాజ్యాధికారం సాధించడమే తీన్మార్ మల్లన్న చేపట్టనున్న పాదయాత్ర ప్రధాన లక్ష్యమని తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్పీ) జిల్లా అధ్యక్షుడు సాయిని పాపన్న అన్నారు. జగిత్యాల జిల్లా రాయికల్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీన్మార్ మల్లన్నపై అనేక కుట్రలు చేసిందని ఆరోపించారు. ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతూ, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న మల్లన్న శాసన మండలిలో అడిగిన ప్రశ్నలకు ప్రభుత్వం సరైన రీతిలో స్పందించలేదని విమర్శించారు.ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, బీసీలు, బహుజనులకు రాజకీయ రాజ్యాధికారం సాధించే లక్ష్యంతో తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సెప్టెంబర్ 17వ తేదీ నుంచి తీన్మార్ మల్లన్న పాదయాత్ర చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. అగ్రవర్ణ పార్టీలను నమ్మి బీసీలు ఇప్పటివరకు మోసపోయారని ఆరోపించిన ఆయన, బీసీలు, బహుజనులు ఐక్యంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీలో సభ్యత్వం తీసుకుని రాజ్యాధికార సాధన కోసం ఒకే తాటిపైకి రావాలని పిలుపునిచ్చారు. బహుజన రాజ్యాధికారం కోసం జరుగుతున్న తీన్మార్ మల్లన్న పాదయాత్రను ప్రజలందరూ విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అరె శేఖర్, జగిత్యాల రురల్ ఉపాధ్యక్షులు దశరథం, అగునూరి గంగరాజం పాల్గొన్నారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పోలీసులకు సహకరించాలి- జిల్లా ఎస్ పీ

- ముందస్తు ప్రణాళికలతో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి. జిల్లా కలెక్టర్
- గణేష్ ఉత్సవాల నేపథ్యంలో జిల్లా కలెక్టరేట్ లో శాంతి కమిటీ సమావేశం




**యాదాద్రి మన వార్త మిర్రర్ ప్రతినిధి** యాదాద్రి భువనగిరి జిల్లా గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా నిర్వహించేందుకు జిల్లా కలెక్టరేట్‌లో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు.జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్, మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీవాణి గారితో పాటు వివిధ శాఖల అధికారులు, జిల్లా శాంతి కమిటీ సభ్యులు సమావేశానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్ గణేష్ ఉత్సవాలు, విగ్రహాల ప్రతిష్ఠాపన, ఊరేగింపులు మరియు నిమజ్జన కార్యక్రమాల సమయంలో పాటించాల్సిన భద్రతా చర్యలపై శాంతి కమిటీ సభ్యులకు, ఉత్సవ నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పోలీసులకు సహకరించాలని, నిబంధనలను పాటిస్తూ ఉత్సవాలను నిర్వహించాలని సూచించారు.జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఐపీఎస్ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాల సందర్భంగా ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు ప్రణాళికతో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. భక్తుల భద్రత, ట్రాఫిక్ నిర్వహణ, పారిశుధ్యం, తాగునీరు, విద్యుత్ సరఫరా, అత్యవసర సేవలు తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులకు మార్గదర్శకాలు జారీ చేశారు.పారిశుధ్య శాఖ, మున్సిపల్ శాఖ, విద్యుత్ శాఖ, ఫైర్ మరియు ఇతర సంబంధిత విభాగాలు తమ పరిధిలో చేపట్టాల్సిన ఏర్పాట్లను సమర్థవంతంగా నిర్వహించాలని, ఉత్సవాల సమయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమన్వయంతో పనిచేయాలని సూచించారు.శాంతియుతమైన, సురక్షితమైన మరియు పర్యావరణహిత గణేష్ ఉత్సవాల నిర్వహణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని అధికారులు పిలుపునిచ్చారు

## శ్రీ సోమనాథ క్షేత్రంలో... శ్రీమహా మృత్యుంజయ యాగం

**వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి సెప్టెంబర్ 09** సమృద్ధిగా వర్షాలు కురవాలని, ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ చౌటుప్పల్ మండల కేంద్రంలోని శ్రీ సోమనాథ క్షేత్రంలో శ్రీ మహా మృత్యుంజయ యాగం ఘనంగా నిర్వహించారు. వేదమూర్తులైన బ్రాహ్మణోత్తములతో శాస్త్రోక్తంగా నిర్వహించిన ఈ యాగంలో శ్రీ సోమనాథ మహర్షి శిష్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రకృతి నుంచి సేకరించిన సమిధలను ఉపయోగించి నిర్వహించిన ఈ యజ్ఞం అనంతరం శ్రీ సోమనాథ మహర్షి క్షేత్రంలో శివలింగానికి క్షీరాభిషేకం చేశారు. మహర్షికి హారతి సమర్పించారు. సోమనాథుని మహాత్యాన్ని కీర్తిస్తూ భజనలు చేశారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాదం వితరణ చేశారు.ఈ సందర్భంగా సోమనాథ క్షేత్రం చౌటుప్పల కమిటీ అధ్యక్షుడు బడుగు నరసింహ మాట్లాడుతూ, మహర్షుల వారి ఆదేశానుసారం ప్రతినెలా మాస శివరాత్రి రోజున లోక కళ్యాణాన్ని కాంక్షిస్తూ శ్రీ మహా మృత్యుంజయ యజ్ఞం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. భక్తితో మనస్ఫూర్తిగా అంకిత భావంతో ఈ యజ్ఞంలో పాల్గొనే భక్తుల మనోభీష్టం నెరవేరుతుందని చెప్పారు. సోమనాథ క్షేత్రం చౌటుప్పల్ కమిటీ కార్యనిర్వాహక అధ్యక్షుడు అప్పిడి రామ్ రెడ్డి, ఉపాధ్యక్షుడు మండలోజు సుభాష్ చంద్ర చారి, కార్యదర్శి గట్టు ప్రభాకర్ గుప్తా, ఉప కార్యదర్శి చిరువెల్ల రవీందర్, కోశాధికారి ఊరా కృష్ణమూర్తి, మహర్షుల వారి శిష్యులు భక్తులు పాల్గొన్నారు.



## ముత్యాలమ్మ తల్లి వార్షికోత్సవంలో వడ్త్య రమేష్

- ప్రత్యేక పూజలు.. ఘనంగా మహా అన్నదానం

**దేవరకొండ సెప్టెంబర్ 09 వార్త మిర్రర్:** దేవరకొండ పట్టణంలోని ముత్యాలమ్మ బజార్‌లో కొలువైన శ్రీ ముత్యాలమ్మ తల్లి మూడో వార్షికోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు బి ఆర్ ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం వడ్త్య రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. పెద్ద సంఖ్యలో భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వడ్త్య రమేష్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ గుండాల అంజయ్య యాదవ్, నేతల వెంకటేష్, పంగ అజయ్, నక్క వెంకటేష్, పెద్దిశెట్టి సత్యం, మాజీ సర్పంచ్ రామకృష్ణ, రామావత్ రమేష్, నీలా రవి బాలాజీ, అరుణ్, చింటూ, కోటేష్, దుర్గా, అయ్యగారు ఫణి, మహేష్, శివతో పాటు పలువురు భక్తులు, నాయకులు పాల్గొన్నారు.



## అనాధ పిల్లలకు నిరంతర యజ్ఞంగా అన్న ప్రసాద వితరణ

-నిరంతర సేవా కార్యక్రమాల ఘనత
కృష్ణ గోపాల్ సేవా సమితి కె సాధ్యం.!
-మానవసేవే... మాధవ సేవగా ముందుకు వెళ్తున్నాము
- డాక్టర్ కపిల్ కుమార్ అగర్వాల్



**వనస్థలిపురం మన వార్త మిర్రర్ ప్రతినిధి** కృష్ణ గోపాల్ సేవాసమితి ఆధ్వర్యంలో నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా అనాధ పాఠశాలలో 300 మంది విద్యార్థులకు ఉదయం అల్పాహార కార్యక్రమాన్ని నిర్వహించారు, సమితి అధ్యక్షులు మాట్లాడుతూ మీ ఇంట్లో శుభకార్యాలు నీ పుట్టినరోజు వేడుకలు అనాధ పిల్లల మధ్యన జరుపుకొని వారికి ఒక పూట కడుపు నింపాలని కోరారు ఈ కార్యక్రమంలో కృష్ణ గోపాల్ సేవాసమితి అధ్యక్షులు డాక్టర్ కపిల్ కుమార్ అగర్వాల్, ట్రెజరర్ ఖుషి అగర్వాల్, ఎగ్జిక్యూటివ్ సభ్యులు సురేష్ గురు స్వామి, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు

## యువజన కాంగ్రెస్ నాగర్ కర్నూల్ జిల్లా ఇంచార్జీగా జరుపుల లక్ష్మీ--తిరుపతి



**దేవరకొండ సెప్టెంబర్ 09 వార్త మిర్రర్:** యువజన కాంగ్రెస్ నాగర్ కర్నూల్ జిల్లా ఇంచార్జీగా జరుపుల లక్ష్మీ--తిరుపతి మరోసారి నియమితులయ్యారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జీ ఖలీద్, రాష్ట్ర కో--ఇంచార్జీలు రోహిణి, భవ్యలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.తన నియామకానికి సహకరిం చిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్కు ప్రత్యేక ధన్యవాదాలు తెలి యజేశారు. అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ యువతను కాంగ్రెస్ పార్టీ వైపు మరింతగా సమీకరించేందుకు కృషి చేస్తానని జరుపుల లక్ష్మీ--తిరుపతి పేర్కొన్నారు.

## రోడ్ల మరమ్మత్తుల కై బిజెపి పోరుబాట... పాదయాత్రగా చలో కలెక్టరేట్

మహా పాదయాత్రని విజయవంతం చేద్దాం- ఆంగోత్ కృష్ణ నాయక్



**మహేశ్వరం మన వార్త మిర్రర్ ప్రతినిధి** మహేశ్వరం మండలం మన్సాన్ పల్లి ఎక్స్ రోడ్ లో మహేశ్వరం మండల భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా అధ్యక్షులు ఆంగోత్ కృష్ణ నాయక్ ఆధ్వర్యంలో 11 సెప్టెంబర్ శుక్రవారం మహేశ్వరం మండలంలోని రోడ్ల మరమ్మతులు చేపట్టాలని భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో "చలో కలెక్టరేట్" బీరప్ప గుడి నుండి మహా పాదయాత్రను విజయవంతం చేయాలని కార్యకర్తల సమావేశాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆంగోత్ కృష్ణ నాయక్ మాట్లాడుతూ మన పిల్లల భవి ష్యత్తు కోసం, యువత రక్షణ కోసం, సురక్షితమైన రోడ్ల కోసం భారతీయ జ న తా పార్టీ చేపడుతున్న పోరుబాటలో మహేశ్వరం మండల ప్రజలు, యువత, రైతులు, మహిళలు సైతం మహా పాదయాత్రగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు

## 15,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి..



**వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిది సెప్టెంబర్ 09** తెలంగాణ రాష్ట్ర డిగ్రీ,పీజీ కళాశాలల యాజమాన్యాల అసోసియేషన్ పిలుపు మేరకు ఈ రోజు స్థానిక గాంధీ పార్కు ఆవరణలో చౌటుప్పల డిగ్రీ కళాశాలల ఆధ్వర్యంలో "మానవహారం" నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అసోసియేషన్ మహాత్మాగాంధీ యూనివర్సిటీ గౌరవ అధ్యక్షులు బత్తుల శంకర్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ, ఈ ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న సుమారుగా 15,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాలల యాజమాన్యాలు, ప్రిన్సిపాళ్లు, విష్ణు కుమార్,మహేందర్ రెడ్డి, ఆంజనేయులు,దుర్గయ్య,అధ్యాపక రవి,లింగస్వామి,సైదులు, బాలరాజు , సంతోష్, హరికృష్ణ, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు..

# ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించాలి

### అధికారులకు సబ్ కలెక్టర్ కరోలిన్ చింగ్టియన్ మావి సూచనలు




**దేవరకొండ సెప్టెంబర్ 09 వార్త మిర్రర్:** దేవరకొండడివిజన్ పరిధిలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని సబ్ కలెక్టర్ కరోలిన్ చింగ్టియన్ మావి అధికారులను ఆదేశించారు.ఎంపిడిఓ కార్యాలయంలో నిర్వహించిన శాంతి కమిటీ సమావేశంలో పోలీసు, మున్సిపల్, విద్యుత్, వైద్య శాఖల అధికారులతో ఆమె సమీక్ష నిర్వహించారు. గణేష్ మండపాల ఏర్పాటు, శోభాయాత్ర రూట్ మ్యాప్, నిమజ్జన ప్రదేశాల్లో విద్యుత్, భద్రత, వైద్య సదుపాయాలు వంటి అంశాలపై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.ఉత్సవాల సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సబ్ కలెక్టర్ సూచించారు

# జీడిపల్లిలో కాంగ్రెస్ హామీల పై బీఆర్ఎస్ పోరుబాట



**కల్వకుర్తి సెప్టెంబర్ 9 వార్త మిర్రర్ ప్రతినిధి:-** కాంగ్రెస్ పార్టీ, రేవంత్ సర్కార్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జీడిపల్లి గ్రామంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ఉప్పల వెంకటేష్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుల పిలుపు మేరకు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున కదిలారు. గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ 'బాకీ కార్డులు' పంపిణీ చేసి, డోర్ స్టిక్కర్లు వేశారు. అనంతరం డీజే బ్యాండ్, తాపేట్లతో గ్రామంలోని ప్రధాన వీధుల వెంట ర్యాలీ నిర్వహించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తయినా 6 గ్యారంటీలు, 420 హామీలు అమలు చేయలేదని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాయికల్ మండల స్థాయి పాఠశాలల ఎంపిక పోటీలు ప్రారంభం



**వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 9**జగిత్యాల జిల్లా రాయికల్ లోని బాలుర ఉన్నత పాఠశాలల క్రీడల్లో భాగంగా బుధవారం రోజు అండర్ 14, 17 బాలికల కబడ్డీ ఖో ఖో వాలీ బాల్ ప్రైమరీ స్కూల్ క్రీడల ఎంపిక పోటీలు ప్రారంభం అయినట్లు మండల విద్యాధికారి రాఘవులు తెలిపారు. ఈ క్రీడల్లో16 పాఠశాల ల బాలికలు 400 మంది విద్యార్థినిలు పాల్గొన్నట్లు తెలిపారు. కార్యక్రవ ంలో స్థానిక వార్డు కౌన్సిలర్ పుర్రె శ్రీధర్ పాల్గొని క్రీడల ద్వారా మానిసిక ఉల్లాసం, ఆత్మ విశ్వాసం పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ మీడియం ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సయ్య, సీనియర్ ఉపాద్యాయులు రాజశేఖర్, రమేష్ లు మండల కన్వీనర్ రాజగోపాల్, పి డి లు క్రిష్ణ ప్రసాద్, గంగాధర్, సుజాత, రమేష్, కిషోర్, సుప్రియ, ప్రతాప్, గంగాధర్, రవీష్, బీమేష్, రాజేందర్, తుకారాం, లు పాల్గొన్నారు.

# రాజ్యసభ సభ్యుడు ఎం. అనిల్‌కుమార్ యాదవ్‌కు జన్మదిన శుభాకాంక్షలు



**సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 9**: రాజ్యసభ సభ్యుడు ఎం. అనిల్‌కుమార్ యాదవ్‌కు తెలంగాణ ప్రభుత్వ ఆర్టీఏ మెంబర్ నేతికార్ సురేష్‌లాల్ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భం గా ఆయన అనిల్ కుమార్ యాదవ్ ను కలిసి భారీ గజమాల వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు అనంతరం ఆయన మాట్లాడుతూ.. అనిల్‌కుమార్ యాదవ్ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవిస్తూ ప్రజాసేవలో మరింత కాలం కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం ఆయన చేస్తున్న సేవలు మరింతగా కొనసాగాలని ఆకాంక్షించారు.

# విశ్వశాంతి పాఠశాలలో తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలు



**వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 9**జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని విశ్వశాంతి పాఠశాలలో కాళోజీ నారాయణ రావు జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. విద్యార్థినీ విద్యార్థులందరికీ పాఠశాల ప్రిన్సిపల్ మచ్చ గంగాధర్ ఆ మహనీయుని గొప్పతనాన్ని చాలా చక్కగా వివరించి చెప్పారు. తర్వాత పాఠశాల ప్రిన్సిపల్ మచ్చ గంగాధర్ మాట్లాడుతూ ఈరోజు మనం తెలంగాణ జాతి గర్వించదగ్గ మహాకవి, ప్రజా వాణి, పద్మవిభూషణ్ కాళోజీ నారాయణరావు జయంతిని జరుపుకుంటున్నాము. ఈ రోజును తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా "తెలంగాణ భాషా దినోత్సవం"గా ప్రకటించుకోవడం మన అందరికీ ఎంతో గర్వకారణం. కాళోజీ కేవలం పుస్తకాలకే పరిమితం కాలేదు. ప్రజల కష్టాలను, కన్నీళ్లను తన కవితల్లో ప్రతిబింబించారు. అన్యాయాన్ని ఎదిరించాలి, ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలి" అని తన రచనల ద్వారా చాటిచెప్పారు. నిజాం నిరంకుశ పాలనను, అరాచకాలను తన కలంతో గట్టిగా ఎదిరించిన నిర్భయ యోధుడు ఆయన. "నా గొడవ" పేరుతో ఆయన రాసిన కవిత్వం ప్రతి ఒక్కరిలోనూ చైతన్యాన్ని నింపింది. ప్రజల భాషలోనే సాహిత్యం ఉండాలని నమ్మిన గొప్ప వ్యక్తి కాళోజీ. మన తెలంగాణ యాసలోని పదునును, సౌందర్యాన్ని ప్రపంచానికి పరిచయం చేశారు. ఆయన ఆశయాలను స్మరిస్తూ, సమాజంలో మంచిని కోరుకుంటూ, మన మాతృభాషను గౌరవిద్దాం. ఈ గొప్ప మహనీయుని మార్గంలో నడుద్దాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు మచ్చ లలిత, విద్యాన్వేష్, ఉపాధ్యాయులు మహేష్, రంజిత్, అఫ్సర్, రజిత, సంజన, ఇందుజ, మంజుల, స్రవంతి, కవిత, సాయిహర్ష, దీపిక, శివాని, సౌజన్య, కళ్యాణి, మాలతి, అహల్య, గాయత్రి, గీత రాణి, ప్రవళిక, కావ్య, ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

# ఊర్కొండలో బీజేపీ కార్యాలయం ప్రారంభించిన ముచర్ల జనార్దన్ రెడ్డి

### - రెండు బస్ స్టాప్ షెల్టర్ల నిర్మాణానికి భూమిపూజ



**ఊర్కొండ, సెప్టెంబర్ 9 వార్త మిర్రర్ ప్రతినిధి:-** ఊర్కొండ మండల కేంద్రంలో బీజేపీ రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మండల కేంద్రంలోని బీజేపీ పార్టీ నూతన కార్యాలయాన్ని ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.అనంతరం బస్సు కోసం ప్రయాణికుల ఇబ్బందును గ్రహించి కోదాడ--రాయచూర్ 167వ జాతీయ రహదారి పై, ఊర్కొండ మండల కేంద్రంలోని స్టేజీకి ఇరువైపులా సుమారు 150 అడుగుల దూరంలో తమ సొంత నిధులతో రెండు బస్ స్టాప్ షెల్టర్ల నిర్మాణానికి ఊర్కొండ సర్పంచ్ మ్యకల మంజుల శ్రీనివాసులుతో కలిసి భూమిపూజ నిర్వహించారు. ప్రయాణికుల సౌకర్యార్థం బస్ షెల్టర్లను నిర్మించడం అభినందనీయమని స్థానికులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు కె. రాజేందర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్, జిల్లా బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లె తిరుపతి, జిల్లా కార్యవర్గ సభ్యుడు లక్ష్మారెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు అంజనేయులు, మండల ప్రధాన కార్యదర్శి బ్రహ్మాచారి, ఉపాధ్యక్షుడు కొమ్ము శ్రీను, కిసాన్ మోర్చా అధ్యక్షులు వెంకట్ రెడ్డి, అశోక్ రెడ్డి, ఎస్టీ మోర్చా అధ్యక్షుడు కిరణ్ నాయక్, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు దుబ్బ రాములు, లక్ష్మయ్య, లక్ష్మణ్ కుమార్ గౌడ్, కొమ్ము శ్రీను, సందీప్ కుమార్, కిట్టు, అరుణ్, కృష్ణయ్య, హరీష్, నవీన్, తేజ, మాధవులు, చంద్రయ్య, మల్లేష్ పాల్గొన్నారు.

# ఘనంగా కాళోజి నారాయణ రావు జయంతి : తెలంగాణ భాషా దినోత్సవం



**వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 9**జగిత్యాల రూరల్ మండలం జాబితా పూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో తెలంగాణ భాషా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా తెలుగు ఉపాధ్యాయుడైన భారతాల రాజ సాగర్ ప్రతి తరగతిలో మంచి హ్యాండ్ రైటింగ్ పోటీలు నిర్వహించారు. 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు తెలుగు లోని ప్రశ్నలతో క్విజ్ పోటీలు నిర్వహించడం జరిగింది. విజేతలకు బహుమతులు ఇచ్చి, వారిని ప్రోత్సహించారు. అనంతరం తెలుగు లోని ప్రముఖ గ్రంథాలను పరిచయం చేయడం జరిగింది. మత గ్రంథలు, రామాయణం, భారతం, భాగవతం, హనుమాన్ చాలీసా, శతకాలు మొదలగు గ్రంథాలను విద్యార్థుల చేత పరిచయం చేయడం జరిగింది. ఇందులో 9 వ, 10 వ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు. వీరిని ప్రధాన ఉపాధ్యాయులు,ఇతర ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ మన మాతృ భాషను మరచిపోవద్దని, ఎక్కడికి వెళ్లిన మనం తెలుగువారమని గర్వశీగా చెప్పుకోవాలని అన్నారు. రామాయణ, భారత, భాగవత కథల లోని నీతిని తెలుసుకొని ఆచరించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో శేషా చలపతి, ఆత్మ చరణ్ రావు, అమరేశ్వరి, రవి, రాజు, సరిత, అంజలి ఇతర ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

# పర్యావరణ పరిరక్షణకు మట్టి గండపతులను పూజించాలి



**వార్త మిర్రర్ జగిత్యాల ప్రతినిధి సెప్టెంబర్9:**
పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మట్టి గణపతిని ప్రతిష్ఠించి నవరాత్రి పూజలు నిర్వహించాలని హిందూ ఉత్సవ సమితి సభ్యులు కోరారు. బుధవారం మండలంలోని అందుకులపేట సమీపంలోని సింగరేణి మహిళా కాలేజీ పక్కన కొప్పు శ్రీనివాస్ బృందం తయారు చేస్తున్న మట్టి గణపతి విగ్రహాలను వారు పరిశీలించి మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణకు మట్టితో తయారు చేసిన గణపతి, దుర్గాదేవి విగ్రహాలు అందమైన కళాకృతిని మట్టితో తయారుచేసి అందిస్తున్నారన్నారు. ఈ మట్టి గణపతులు దుర్గా దేవి విగ్రహాలతో ఎలాంటి పర్యావరణ కాలుష్యం జరగకుండా నివారిస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ మట్టి గణపతి లను పూజించి పర్యావరణ పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా హిందూ ఉత్సవ సమితి సభ్యులు ధర్మజాగరణ సభ్యులు రామటెంకి దుర్గరాజు, ఆకుదారి లక్ష్మీనారాయణ, పైడిమల్ల అరుణ్ కుమార్, చెలిమేటి చంద్రమౌళి, దుస్స రాజన్న, వాసాల కుమార్, పోతరవేణి సదానందం, విగ్రహ తయారీదారులు కొప్పు శ్రీనివాస్, రోహిత్ లు పాల్గొన్నారు .

# దేవరకొండ విద్యుత్ శాఖ ఏడీఈగా నారాయణ శ్రీనివాస్ రెడ్డి

### ఆరు నెలలుగా ఖాళీగా ఉన్న పోస్టుకు కొత్త అధికారి నియామకం



**దేవరకొండ సెప్టెంబర్ 09 వార్త మిర్రర్:**దేవరకొండ విద్యుత్ శాఖ అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్ (ఏడీఈ)గా నారాయణ శ్రీనివాస్ రెడ్డి బాధ్యతలు స్వీకరిం చారు. విర్యాలగూడలో ఏఈగా విధులు నిర్వహించిన ఆయన పదోన్నతిపై దేవ రకొండకు వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా విద్యుత్ శాఖ సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు.గతంలో పనిచేసిన ఏడీఈ లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడిన నేపథ్యంలో ఈ పోస్టు సుమారు ఆరు నెలలుగా ఖాళీగా ఉంది. తాజాగా శ్రీనివాస్ రెడ్డి నియామకంతో ఏడీఈ పోస్టు భర్తీ అయింది.

# రాయికల్ కేజీబీవీ పాఠశాలలో తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలు

**వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 9** కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకుని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ), రాయికల్ పాఠశాలలో తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ శోభారాణి మాట్లాడుతూ, "తెలంగాణ భాష మన యాస కాదు, మన శ్వాస. మన భాష మన ఆత్మగౌరవానికి ప్రతీక. కాళోజీ చెప్పినట్టుగా మన తెలంగాణ భాషను, పోటీల్లో గెలుపొందిన విద్యార్థినులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయులు, ఇతర సబ్జెక్టుల ఉపాధ్యాయులు, సిబ్బంది, పాల్గొన్నారు.

